## ప్రోత్సాహంతోనే అద్భుతాలు సృష్టిస్తారు

### మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకిస్తున్న మాజీ మంత్రి

వనపర్తి టౌన్, మార్చి 5 : ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం సీవీ రామన్ టాలెంట్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన వైద్య, వైజ్ఞానిక ప్రదర్శనలను ఆయన తిలకించారు. అందులో విద్యార్థులు తెలంగాణ సంస్కృతులను , వృత్తి నైపుణ్యాలను, ఆధునిక కాలంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న పలు అంశాలను కన్నులకు కట్టినట్లు ప్రదర్శించారని మాజీమంత్రి చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, అశోక్, కంచె రవి, లక్ష్మణ్, యాజ మాన్య సభ్యులు డాక్టర్ మురళీదర్, శారద, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**విశ్రాంత ఉపాధ్యాయుడిని సన్మానం**

వనపర్తి టౌన్, మార్చి 5 : ఇటీవల రిటైర్ అయిన ఉపాధ్యాయుడు కృష్ణయ్యను బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం సమాజ సేవలకు విస్తృత కృషి చేయాలని మాజీ మంత్రి కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు అశోక్, ప్రేమనాథ్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, శివ పాల్గొన్నారు.

## మహిళాశక్తి యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

- **వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి టౌన్, మార్చి 5 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంలోని 16రకాల యూనిట్ల గ్రౌండింగ్ వందశాతం పూర్తి చేసి, లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మహిళాశక్తి పథకం యూనిట్లలక్ష్యం, బ్యాంక్‌లింకేజీ రుణాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. మహిళన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. 16రకాల యూనిట్ల గ్రౌండింగ్ వందశాతం పూర్తయ్యేలా అధికారులు కృషిచేయాలని ఆ దేశించారు. సమావేశంలో డీఆర్‌డీవో ఉమాదేవి, డీపీఎం బాషానాయక్, ఏఎల్డిం సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్‌ప్లాన్‌కు సమగ్రడేటా సేకరించాలి

- **అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**

గద్వాల, మార్చి 5 : గద్వాల మున్సిపాల్టీ మాస్టర్‌ప్లాన్ రూపొందించేందుకు సమగ్ర డేటా త్వరితగతిన సేకరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సంబంధితశాఖాధికారులకు ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ సమావేశ హాల్‌లో టౌన్‌ప్లానింగ్‌శాఖ హైదరబాద్ రీజినల్ డైరెక్టర్ నరసింహారెడ్డితో కలిసి సంబంధిత అధికారులకు మాస్టర్‌ప్లాన్ ప్రతిపాదనల రూపకల్పనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా డ్రోన్ సర్వేద్వారా సమగ్ర సమాచారం సేకరించినట్లు తెలిపారు.నివాసప్రాంతాలు.పారిశ్రామిక వృద్ధి,వాణిజ్య అభివృద్ధి జరిగే ప్రాంతాలను గుర్తించడం జరిగేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ దశరథం వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కత్తితో బెదిరించి చోరీ

అలంపూర్ చౌరస్తా, మార్చి 5 : ఒక వ్యక్తిని ముగ్గురు వ్యక్తులు కత్తితో బెదిరించి చోరీకి పాల్పడిన ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం.. మానవపాడు మండల కొర్విపాడు గ్రామానికి చెందిన ఫిలేమన్ అనే వ్యక్తి 2వ తేదీ ఆదివారం సాయంత్రం ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తా సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తూ బైక్‌ను రోడ్డు పక్కన నిలిపి కళాకృత్యాల కోసం వెళ్తుండగా అంతలోనే అతని వెనకాల ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు స్కూటీ మీద వచ్చి కత్తితో బెదిరించి తన దగ్గర ఉన్న బైక్, మొబైల్ ఫోన్, రూ.2,500 నగదును లాక్కొని వెళ్లారు.

వీటి మొత్తం విలువ రూ.1,47,500 ఉందని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ

ఐజ బ్రాంచి (Sol id: 28491) మహబూబ్‌నగర్ రీజియన్, మొబైల్ నెం. 9030451215, ఇమెయిల్: ubin0828491@unionbankofindia.bank

Ref: 28491/SARFAESIA/Sale Notice/900661696-4/2024-25 Date: 27-02-2025

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)**

**దిగువ వారికి: రుణగ్రహీత(లు)/ దరఖాస్తుదారు:** మెసర్స్ సాయి శ్రీ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని **యాజమాని: శ్రీ కోవలదిన్నే శంకర్ రెడ్డి,** చిరునామా-1: సర్వే నెం.236/ఎ1/1/1/1, సతర్ల గ్రామం, ఇటిక్యాల మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ-509128. చిరునామా-2: ఇం.నెం.2-25, సతర్ల గ్రామం, ఇటిక్యాల మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ-509128. మొబైల్ నెం.9666555710 మరియు ఇమెయిల్ ఐడి: saisriindustries007@gmail.com.

**యాజమాని: శ్రీ కోవలదిన్నే శంకర్ రెడ్డి, (మెసర్స్ సాయి శ్రీ ఇండస్ట్రీస్ యాజమాని) తండ్రి కోవలదిన్నే దామోదర్ రెడ్డి,** చిరునామా-1: సర్వే నెం.236/ఎ1/1/1/1, సతర్ల గ్రామం, ఇటిక్యాల మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ-509 128. చిరునామా-2: ఇం.నెం.2-25, సతర్ల గ్రామం, ఇటిక్యాల మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ-509128. మొబైల్ నెం.9666555710 మరియు ఇమెయిల్ ఐడి: saisriindustries007@gmail.com.

**సర్/మేడమ్,**

**విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయిపడిన మొత్తము రాబట్టుకొనుటకు మెసర్స్ సాయి శ్రీ ఇండస్ట్రీస్, యజమాని: శ్రీ కె.శంకర్ రెడ్డి తండ్రి కె.దామోదర్ రెడ్డికి చెందిన ఆస్తి యొక్క విక్రయం.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 28491-ఐజా (గతంలో ఆంధ్రాబ్యాంక్), సెక్యూర్డ్ క్రెడిటార్ ఇందులో నిర్దిష్టపరచిన సమయంలోగా బకాయిలు చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **20-09-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నిర్దిష్ట కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి **28-11-2024న** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువల్ల ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో సహా ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బ్యాంక్ ద్వారా భరించబడిన తదనంతర వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా బ్యాంక్‌కు బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో తెలిపిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

**మెషినరీ వివరణ**

**UET- రౌండ్ డ్రిప్ పైప్ ప్లాంట్ (ఎక్స్‌ట్రూషన్ లైన్-75 MM డ్రిప్ మెషిన్ 50 mt/min (సైజ్: 12MM నుండి 16 MM)**
**a) UET- 75 MM రౌండ్ డ్రిప్ ఎక్స్‌ట్రూడర్.**
**b) UET- 50 MM ఎక్స్‌ట్రూడర్ 7.5 HP మోటార్‌తో కోటింగ్ కొరకు**
**c) UET- DIA Head ABA టైప్**
**d) UET- వాక్యూమ్ + కూలింగ్ ట్యాంక్**
**e) UET- హాల్ ఆఫ్**
**f) UET- సర్వో పంచింగ్**
**g) UET- వైండింగ్**
**h) UET- హాపర్ 60 కెజి బ్యాచ్ కెపాసిటి**

**మెషినరీ గల ప్రదేశం: శ్రీ కోవలదిన్నే శంకర్ రెడ్డి, తండ్రి కోవలదిన్నే దామోదర్ రెడ్డికి చెందినది,** సర్వే నెం.236/ఎ1/1/1/1, సతర్ల గ్రామం, ఇటిక్యాల మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ-509128, మరియు ఐజా బ్రాంచి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (SOI ID: 28491), మహబూబ్‌నగర్ రీజియన్‌కు తనఖా పెట్టబడినది.

**ప్రదేశం: ఐజ,**
**తేది: 27-02-2025.**
**చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, ఐజ బ్రాంచి (Sol id: 28491), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**



NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★ I, **BEGUM ARIFA MIRZA** W/o **Mirza Hussain Baig** R/o H-No : 6-4-4, Momin Street,Gadwal Town and Dist : Jogulamba Gadwal (TG) , hereby declare that I have changed my name in my husbands Army Records (in family details column) from **BEGUM ARIFA MIRZA** (Old Name) to **AREEFA NAHID**(new name) as per my Education certificates/Aadhar Card..
**NT-MBNR**

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748


# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు షురూ..

- **మొదటిరోజు 155మంది విద్యార్థులు గైర్హాజరు**
- **ఇంటర్‌నోడల్ అధికారి కేంద్రాల పరిశీలన**

గద్వాల టౌన్, మార్చి 5 : ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా మొత్తం మీద 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో మొదటి రోజు బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లావ్యాప్తంగా రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు మొత్తం 3,415 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 3,304 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అందులో 111 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ పరీక్షకు 820 మంది విద్యార్థులు హాజరుకావల్సి ఉండగా 776 మంది హాజరుకాగా 44 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్‌శాఖ గట్టి బందోబస్తు చేసింది. కేంద్రాల వద్ద పరిస్థితిని సీఐ టంగుటూరి శ్రీను, ఎస్సై కల్యాణ్ సమీక్షించారు.

పరీక్షాకేంద్రాలను తనిఖీ చేస్తున్న ఎస్పీ తోట శ్రీనివాసరావు

విద్యార్థుల హాల్‌టిక్కెట్లను పరిశీలిస్తున్న ఇంటర్ నోడల్ అధికారి

**ఇంటర్‌నోడల్ అధికారి కేంద్రాల పరిశీలన**

మొదటి సంవత్సర పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్ నో డల్ అధికారి హృదయరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూ చించారు. ఎలాంటి మానసిక ఒత్తిడి లోనవ్వకుండా పరీక్ష లు రాసేలా సదుపాయాలు కల్పించాలన్నారు. అంతకు ముందు ఆయన విద్యార్థులు హాల్‌టికెట్లను పరిశీలించి విద్యార్థులకు సూచనలు చేశారు.

**పటిష్టంగా పోలీసులు బందోబస్తు**

ధరూరు, మార్చి 5 : మండలకేంద్రంలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై కొండ శ్రీహరి తెలిపారు. బుధవారం ప్రారంభమైన పరీక్షలకు మొత్తం 347మంది విద్యార్థులకు గానూ 341మంది పరీక్షలు రాయగా, ఆరుగురు విద్యార్థుల గైర్హాజరైనట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరీక్షాకేంద్రం వద్ద సిబ్బందితో పటిష్టమైన పర్యవేక్ష చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ**

గద్వాల అర్బన్, మార్చి 5 : పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని పోలీస్ అధికారులను అదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు దృష్టిలో ఉంచుకొని గురువారం జిల్లా కేంద్రంలోని ఆయా కాలేజీలను సందర్శించారు. ఈ క్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి, విద్యార్థుల హాజరు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూసుకొవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ మొగిలయ్య, సాయుధ దళ డీఎస్పీ నరేందర్‌రావు, సీఐ శ్రీను, ఎస్సై కల్యాణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

**మొదటి రోజూ ప్రశాంతం**

మల్దకల్, మార్చి 5 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూ నియర్ కళ శాలలో బుధవారం జరిగిన ఇంటర్‌మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు చీఫ్ సూపరింటెండెంట్ గోవర్ధన్‌శెట్టి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ శ్రీరాములు తెలిపారు. మొదటి సంవత్సరం తెలుగు, పరీక్షకు గానూ మొత్తం 94మంది విద్యార్దులు హాజరుకావాల్సి ఉండగా వీరిలో 84మంది విద్యార్థులు హాజరైనట్లు వారు తెలిపారు. సిట్టింగ్‌స్క్వాడ్ అధికారులు పరీక్షా కేంద్రాన్ని తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు.

**గట్టులో...**

గట్టు, మార్చి 5 : ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక జూనియర్ కళాశాల పరీక్షాకేంద్రంలో జనరల్‌కు సంబంధించి 277 మంది విద్యార్థులకుగానూ 271మంది, ఒకేషనల్‌కు సంబంధించి 60 మంది విద్యార్థులకుగానూ 52 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు సీఎస్ కేహెచ్‌డీ రాజు, డిపార్ట్‌మెంటల్ అధికారి కాశీవిశ్వనాథ్ తెలిపారు.

**అయిజలో..**

అయిజ, మార్చి 5 : పట్టణంలోని మూడుపరీక్షా కేంద్రాల్లో బుధవారం ఇంటర్ పరీక్షలు షురూ అయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల, హరిహర, అరోరా జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, హిందీ, సంస్కృతం, అరబిక్ సబ్జెక్టు పరీక్షలు నిర్వహించారు. మూడుపరీక్షా కేంద్రాలకు 736మంది విద్యార్థులను కేటాయించగా, 707 మంది హాజరుకాగా, 29 మంది గైర్హాజరైనట్లు ఆయా కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలోనే కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

విద్యార్థులను తనిఖీ చేసి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్న అధ్యాపకులు

# వనపర్తి జిల్లాలో 238 మంది గైర్హాజరు

- **కేంద్రాలను తనిఖీ చేసిన డీఐఈవో**

వనపర్తి టౌన్, మార్చి 5 : రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా జిల్లావ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్ వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా కొనసాగాయి. ముందుగానే విద్యార్థులను పరీక్ష హాల్‌లోకి అనుమతించారు. మొదటిసంవత్సరం పరీక్షల్లో తెలుగు, హిందీ, సంస్కృతం, అరబిక్ సబ్జెక్టులకు పరీక్షలు జరగగా మొత్తం 6,714 మంది విద్యార్థులకు గాను 6,476 మంది విద్యార్థులు హాజరవ్వగా 238 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో ఎర్రఅంజయ్య తెలిపారు. అందులో జనరల్ విభాగంలో 5,509 మందికి 5,344 విద్యార్థులు హాజరుకాగా 165 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,205 మంది విద్యార్థులకు గాను 1,132 మంది హాజరవ్వగా 73మంది గైర్హాజరయ్యారని చెప్పారు. మొదటి రోజు రాహుస్, జాగృతి జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను డీఐఈవో సందర్శించారు. పాన్‌గల్ ప్రభుత్వ కళాశాల కేంద్రాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాల్‌లోకి అనుమతించారు. కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయగా వైద్య సిబ్బందిని కూడా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచారు. 144సెక్షన్ అమలు చేశారు. మొదటిరోజు జిల్లావ్యాప్తంగా విద్యార్థులు ఎవ్వరు కూడా డిబార్ కాలేదు.

పరీక్షాకేంద్రం వద్దకు పరుగెత్తి వస్తున్న విద్యార్థులు

పరీక్షాకేంద్రాన్ని పరిశీలించిన డీఐఈవో ఎర్ర అంజయ్య

వనపర్తిలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న స్క్వాడ్ బృందం

**ఆత్మకూర్‌లో..**

అమరచింత, మార్చి 5 : ఇంటర్‌పరీక్షలు ఆత్మకూర్ పట్టణంలోని రెండుపరీక్ష కేంద్రాల్లో మొదటిరోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వ జూనియార్ కళాశాల, వికాశ్ జూనియర్ కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 442మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానుండగా, 30మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ భాగ్యవర్ధర్‌రెడ్డి, శాంతరెడ్డి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 374మంది విద్యార్థులకు గానూ 21, వికాశ్ జూనియర్ కళాశాలలో 167 మంది విద్యార్థులకు గాను 9 మంది హాజరు కాలేదన్నారు.

## ఆలయం నిధుల దుర్వినియోగంపై లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆగ్రహం

- **సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశం**
- **ఆలయ అర్చకుడు ఆనంద్‌శర్మ క్రిమినల్ కేసుపై స్పీకర్‌కు నివేదిక పంపిన కలెక్టర్**

గద్వాల, మార్చి 4: జోగులాంబ ఆలయం నిధుల దుర్వినియోగంపై లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆలయ అర్చకుడు ఆనంద్‌శర్మ, ఈవో పురేందర్ పాత్రపై పత్రికలు, టీవీల్లో వచ్చిన వార్తల ఆధారంగా సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేయాలని చైర్మన్, జిల్లా సెసెన్స్ జడ్జి, జిల్లా లీగల్‌సెల్ అథారిటీ కే కుష ఎండోమెంట్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెసెన్స్ జడ్జి కుష ఎండోమెంట్ కమిషర్‌ను పూర్తిస్థాయి వివరణ ఇవ్వాలని కోరారు. గత కొద్ది రోజులుగా ఆలయం లెక్కలు, విరాళాలు, ఆభరణాల మాయంపై పత్రికలు, మీడియాలో వార్తలు వస్తున్న నేపథ్యంలో సిబ్బందిపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఏప్రిల్ 4వ తేదీలోగా హైదరాబాద్‌లోని రాష్ట్రలీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ముందు వివరణ ఇవ్వాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఆలయ అర్చకుడు ఆనంద్‌శర్మపై అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు శాసనసభ స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. స్పీకర్ కార్యాలయం ఆదేశాలతో జిల్లా కలెక్టర్ సంతోష్ పూర్తి నివేదికను స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు అందజేసినట్లు తెలిసింది. ఆనంద్‌శర్మ, ఎమ్మెల్యే విజయుడు కుటుంబ సభ్యులతో ఉన్న సమయంలో ముఖానికి మాస్క్ ధరించి ఫొటోలు తీసి ఆయన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన మాట వాస్తవమే అని నిర్ధారించడంతోపాటు పూజారి ఆనంద్‌శర్మపై క్రిమినల్ కేసు నమోదు అంశాలను కూడా కలెక్టర్ తన నివేదికలో పొందుపర్చినట్లు సమాచారం. ఒకవైపు కర్నూల్ పోలీసులు విచారణ, మరోవైపు జిల్లా కలెక్టర్ రహస్య నివేదికతో పూజారి మీడియా ముందుకు వచ్చి ఎమ్మెల్యేను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో మరో వివాదంలో పూజారి చిక్కుకున్నట్లు అయింది. పూజారి మీడియా ముందు మాట్లడడంపై దేవాదాయశాఖ అధికారులు ఆగ్రహంతో ఉన్నట్టు సమాచారం.

**పోలీస్ కుటుంబాలకు అండగా వుంటాం : ఎస్పీ**

గద్వాల అర్బన్, మార్చి 5 : పోలీస్‌సిబ్బంది కుటుంబాలకు పోలీస్‌శాఖ అండగా ఉంటుందని ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిలా పరిధిలోని కేటీదొడ్డి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రావణి గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. శ్రావణికి సంబంధించిన కార్పస్‌ఫండ్ కింద రూ.50వేలు, ఫ్లాగ్‌ఫండ్ కింద రూ.10వేలు చెక్కును గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శ్రావణి కుటుంబ సభ్యులకు ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ నాగేంద్రం, ఏఈ సతీశ్ తదితరులున్నారు.

**సమగ్ర సేవా కేంద్రం ప్రారంభం**

గట్టు, మార్చి 5 : మండలంలోని పెంచికలపాడులో భవిష్య భారత్ ఎల్‌టీఐ మైండ్‌ట్రీ సహకారంలో సమగ్ర సేవా కేంద్రాన్ని(సీఎస్ఆర్‌సీ) బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీపీఎం ఆనంద్ మాట్లాడుతూ.. పంటల సాగుపై అవగాహనతోపాటు పలు సేవలను వినియోగించుకోవడానికి కేంద్రం ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సంబంధింత సంస్థ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, హరి, మునిస్వామి, ఫార్మసిస్ట్ జిలాని పాల్గొన్నారు.

**సైన్స్ మేళా ప్రారంభం**

అమరచింత, మార్చి 5 : పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్‌మేళాను బుధవారం అమరచింత ఎంఈవో భాస్కర్‌సింగ్, పాఠశాల హెచ్ఎం కృష్ణవేణమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎంఈవో, ఉపాధ్యాయులు తిలకించి విద్యార్థులను అభినందిచారు.

**మధ్యాహ్న భోజన పథకంపై విచారణ**

మల్దకల్, మార్చి 5 : మండలంలోని పాల్వాయి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పట్ల గ్రామస్తులు తాసీల్దార్ షాహిదాబేగంకు ఫిర్యాదు చేశారు. దీంతో తాసీల్దార్ షాహిదాబేగంతో పాటు ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంఈవో సురేశ్ బుధవారం గ్రామాన్ని సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంపై విద్యార్థులతో విచారణ చేపట్టారు.

## ప్రభుత్వఉద్యోగి విధులకు ఆటంకం కలిగిన కేసులో

- **9 మందికి నెల జైలుశిక్ష.. వెయ్యి జరిమాన**

గద్వాల అర్బన్, మార్చి 5 : ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆంటకం కలిగించడమే కాకుండా ప్రభుత్వ ప్రాపర్టీని ధ్వంసం చేసిన కేసుల్లో 9మందికి నెలరోజులు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమాన విధిస్తూ మహబూబ్ నగర్ మొదటి ఏడీజె కోర్టు న్యాయమూర్తి కల్యాణ్ చక్రవర్తి తీర్పును వెల్లడించారు. పోలీసుల కథనం మేర కు.. 07-11-2017వ తేదిన జిల్లాకేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో జిల్లా మార్కెట్ అధికారి పుష్పమ్మ విధులు నిర్వహిస్తున్న క్రమంలో మార్కెట్ వచ్చిన కొంత మంది రైతులు తమ వేరుశెనగ పంటకు ధర తక్కువ వేశారని నిరసన వ్యక్తం చేస్తూ పుష్పమ్మతో వాగ్వివాదం చేస్తూ విధులకు ఆటంకం కలిగిస్తు ప్రభుత్వ కార్యాలయం సంబంధించి వస్తువులను ధ్వంసం చేశారు. అనంతరం పుష్పమ్మ ఫిర్యాదు మేరకు టౌన్ అప్పటి ఎస్సై శ్రీనివాస్ నిందితులు పింజరి గోకారి, మహబూబ్, గుడిసె సవారన్న, కుర్వభీముడు, మైబు, ఖాజా హుస్సేన్, నరేశ్, గోవింద్, మద్దెలబండ వెంకటేశ్ తదితర వ్యక్తులపై కేసునమోదు చేసి విచారణ చేపట్టి దాడి చేసినట్లు తేలడంతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి చార్జీషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. అనంతరం కోర్టులో ఇరువురి వాదనలు అనంతరం నిందితులు అయిన 9మందిపై నెలరోజులు జైలుశిక్షతో పాటు రూ.వెయ్యి జరిమాన విధిస్తూ తీర్పును వెల్లడించారు. నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన డీఎస్పీ మొగిలయ్య, సీఐ శ్రీను, ఎస్సై కల్యాణ్ కుమార్, పీపీ కిరణ్‌కుమార్‌రెడ్డి కోర్టు ఏఎస్సై నర్సింహులును ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

**కారు అతివేగంతో.. ఒకరు మృతి**

కొత్తకోట, మార్చి 5 : కారు అతివేగంగా నడపడం వలన ఒకరు మృతి చెందిన ఘటన బుధవారం మండలంలోని నాటవెల్లి జాతీయ రహదారి 44పై చోటు చేసుకున్నది. ఎస్సై ఆనంద్ కథనం మేరకు తిరుపతిలో నివాసం ఉంటున్న లోకేష్ రాజు వారి తల్లిదండ్రులతో కలిసి తిరుపతి నుంచి హైదరాబాద్‌లోని వారి బంధువుల వివాహానికి వెళ్తున్నారని ఆయన తెలిపారు. బుధవారం తెల్లవారు జామున ఉదయం 4:30 గంటలకు మార్గమధ్యలో నాటవెల్లి బ్రిడ్జి సమీపంలో డ్రైవరు అతివేగం వలన కారు ముందు వెళ్తున్న గుర్తు తెలియని వాహనాన్ని ఢీ కొట్టిందని తెలిపారు. దీంతో కారులో డ్రైవరు ప్రక్కన కూర్చున్న లోకేశ్‌రాజు తండ్రి రామయ్య(58) తలపై బలంగా తగలడం వలన అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. లోకేశ్‌రాజు తల్లి వసంతలకు తీవ్ర గాయాలయ్యాయనాక్కరు. కారుడ్రైవర్ పర్వతాలు మల్లికార్జున్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సై కేసున మోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## పేదింటి ఆడపిల్లలకు అండగా ఉంటాం

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

- **అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు**
- **400మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ**

అలంపూర్ చౌరస్తా, మార్చి 5 : పేదింటి ఆడపిల్లలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. బుధవారం ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అలంపూర్ నియోజకవర్గంలోని పలు మండలాల చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు పెళ్లి కానుకగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో మేలు జరుగుతున్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆడపిల్లల పెళ్లిలకు ఆర్థిక ఇబ్బందులు ఉండేదన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రారంభించి పేద ప్రజలకు ఆసరాగ నిలిచారన్నారు. అనంతరం అలంపూర్, ఉండవల్లి, ఇటిక్యాల, మానవపాడు, వడ్డేపల్లి, రాజోలి మండలాలకు చెందిన 400 మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకుల చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అయామండలాల తాసీల్దార్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

- **జిల్లా న్యాయమూర్తి రజిని**

వనపర్తి టౌన్, మార్చి 5 : పని ప్రదేశాల వద్ద మహిళలను లైంగికంగా వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వి.రజిని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా జిల్లాన్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఖచ్చితంగా ఇంటర్నల్ ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అందులో ఇద్దరు మహిళలు ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ యూనిస్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, లీగల్‌కౌన్సిల్ నాయకులు ఉత్తరయ్య ఉన్నారు.

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి రజిని

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

- **గద్వాల కలెక్టర్ సంతోష్**

గద్వాల టౌన్, మార్చి 5 : మున్సిపాలిటీలో ప్రతిఅధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఆయనతో పాటు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. సిబ్బంది హాజరు పారదర్శకంగా ఉండాలన్నారు. బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని చెప్పారు. మున్సిపల్ వాహనాలకు జీపీఎస్ ట్రాకర్ అమలు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటిలో కీలక పదవులకు బాధ్యతలు లేని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించకుండా రెగ్యులర్ ఉద్యోగులను నియమించాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. కేటాయించిన బడ్జెట్‌ను సమర్థవంతంగా ఉపయోగించి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.